ఆర్తీ అగర్వాల్ తో సంభాషణ - by RING, SKU

Back Home

ఈ పేజీని పంపండి

ప్రముఖ కధానాయికి ఆర్తీ అగర్వాల్ "నేనున్నాను" చిత్రం ప్రమోషన్ కోసం న్యూజెర్సీ వచ్చినప్పుడు కబుర్లు సైట్ తరఫున RING, SKU ఆమెతో మాట్లాడటం జరిగింది. మాకు ఈ అవకాశం కలగచేసిన శ్రీ అట్లూరి కీ, ఈ ప్రయత్నం లో సహాయపడిన విష్ణు, Just4Fun లకి మా కృతజ్ఞతలు. ఆర్తీ అగర్వాల్ తో జరిపిన సంభాషణ వివరాలు..

రింగ్: హలో ఆర్తీ. ఎలా వున్నారు.



ఆర్తి: బాగున్నాను.

రింగ్: మీ డల్లాస్ ట్రిప్ ఎలా జరిగింది?

ఆర్తి: చాలా బాగా జరిగింది. అయామ్ వెరీ హేపీ.

రింగ్: సరే, మొదలెడదామా?

ఆర్తి: అలాగే

రింగ్: మీ గురించి చెప్పండి.. అదే, మీ స్కూల్ లైఫ్ గురించీ, ఎక్కడ చదివారు మొదలైన వివరాలు.

ఆర్తి: నేను పుట్టిందీ పెరిగిందీ US లో. ఇంకా చెప్పాలంటే అంటే, న్యూజెర్సీ లో. నేను చాలా సింపుల్ అమ్మాయిని. ఫేమిలీ వేల్యూస్ తో పెంచారు నన్ను. నాకు ఒక అన్నయ్య వున్నాడు. మా కుటుంబం లో అయిదుగురు సభ్యులు వున్నారు. మేము అంతా చాలా క్లోజ్ ఫేమిలీ. నాకు ఆటలు అంటే చాలా ఇష్టం. బాస్కెట్ బాల్ ప్లేయర్ అవాలనుకున్నాను. ఇంక సినిమాలు.. ఏదో అలా జరిగిపోయింది. నేనెప్పుడు కలలో కూడా కనుకోలేదు. కానీ నేను నటిని అయ్యాను.

రింగ్: మీరు తెలుగులో వెంకటేష్ తో మొదట నటించారు. తరువాత యూత్ హీరో తరుణ్ తో నటించారు. వెంటవెంటనే తెలుగు ఫీల్డ్ లోని నలుగురు పెద్ద హీరోలతోనూ నటించారు. వాళ్ళందరిదీ వేరు వేరు స్టయిల్ కదా నటించడం లో. మీరు ఎలా ఫీల్ అయ్యారు వాళ్ళతో నటించేటప్పుడు?

ఆర్తి: తెలుసా.. ఇలా రకరకాల హీరోలతో నటించటం, వేరు వేరు వయస్సుల హీరోలతో నటించటం నిజంగా గొప్ప అనుభూతి! వాళ్ళందరితో నటిస్తున్నప్పుడు చాలా నేర్చుకోవచ్చు. ఉదాహరణ కి "వసంతం" చిత్రం లో గృహిణి పాత్ర పోషించాను.. అదే హీరో తో 19-20 ఏళ్ళ బబ్లీ గర్ల్ పాత్ర పోషించాను.

SKU: చిరంజీవి గారితో నటించిన ఆ చిత్రం లో మీ నటన మాత్రం నాకు చాలా నచ్చింది.

ఆర్తి: ఓ "ఇంద్ర" చిత్రం.

రింగ్: మీకు ఏ హీరో అంటే ఎక్కువ ఇష్టం? ఎందుకు?

ఆర్తి: అంటే నటన విషయం లోనా?

రింగ్: అవును.

ఆర్తి: నటనాపరంగా చెప్పాలంటే, నాకు ఇష్టమైన హీరో వెంకటేష్. నాకు ఆయనతో నటించటం ఇష్టం. ఆయన నటన వెర్సటైల్ గా, స్పాన్ టేనియస్ గా అనిపిస్తుంది. అందుకే ఆయన తో కలిసి నటించటం అంటే నాకు ఇష్టం.

రింగ్: మీరు తెలుగు లో అగ్రస్థానానికి చేరుకున్నారు. కానీ బాలీవుడ్ లో మళ్ళీ నటించకపోవటానికి కారణం ఏమిటి? అంటే, మీ చిత్ర రంగ ప్రవేశం బాలీవుడ్ లో చేసారు. తరువాత టాలీవుడ్ లోకి వచ్చారు. కానీ తిరిగి మరే బాలీవుడ్ చిత్రం లోనూ మీరు నటించలేదు. కారణం?

ఆర్తి: ఎందుకంటే, నాకు బాలీవుడ్ లో అవకాశాలు వచ్చాయి కానీ, వాటిలో ఏవీ నాకు ఆశక్తికరం గా అనిపించలేదు. నేను చెయ్యాలనుకున్న పాత్రలేవీ నాకు అక్కడ రాలేదు. సరిగ్గా అదే సమయం లో నేను ఇక్కడ చాలా బిజీ గా కూడా వున్నాను. మంచి పాత్రలు వస్తే, తమిళం, మళయాలం లో కూడా నటించటానికి నాకు అభ్యంతరం లేదు. నటి గా నాకు కావలసిందల్లా మంచి పాత్ర. అంతే!



SKU: మరి బాలీవుడ్ లో ఏ హీరో తో నటించాలన్నది మీ కల?

ఆర్తి: షారూఖ్ ఖాన్

రింగ్: (నవ్వుతూ) ఇది కొంచెం ఆబ్వియస్ ఆన్సర్ అనుకుంటా..

ఆర్తి: అవును. ప్రతీ ఆడపిల్లకీ వుండే కోరికే అది అని నా ఉద్దేశ్యం.

రింగ్: టాలీవుడ్ లో కథానాయిక గా, మీరు రాబోయే మూడేళ్ళ కాలం లో ఏ స్థాయి లో వుండాలని అనుకుంటున్నారు? అంటే, కథానాయిక గా ఎక్కువ కాలం ఈ రంగం లో మన్నగలగటం కొంచెం కష్టమైన విషయం కదా?

ఆర్తి: ఈ నటన అనేది మానేయగానే, నాకు నా చదువు కంటిన్యూ చేయాలని వుంది. నాకు నా స్వంత బిజినెస్ చేయాలని వుంది.

SKU: ఏం బిజినెస్ చేద్దామని?

ఆర్తి: మా నాన్నగారు ఒక బిజినెస్ మేన్. ఆయనకి మోటల్స్ అవీ వున్నాయి. నాకు నా స్వంత బొటీక్ మొదలెట్టాలని వుంది.

రింగ్: మీరు న్యూజెర్సీ లో పుట్టారు, పెరిగారు. ప్రస్తుతం హైదరాబాదు లో వుంటున్నారు. ఈ రెండు ప్రదేశాలలో జీవనశైలి లో తేడాలు ఏమిటంటారు?

ఆర్తి: తేడా వచ్చి కేవలం మనుషుల్లోనే. ఇక్కడ మనుష్యులు వేరే గా వుంటారు అనేకన్నా, హైదరాబాదు లో అదీ, చిత్ర రంగం లో మనుష్యులు తేడా గా వుంటారనటం మేలు. నాకు ఆ తరహా మనుష్యులు నచ్చరు. నేనూ చిత్ర రంగం లో మనిషినే. కానీ నేను ఆ మనుష్యుల మధ్య పుట్టలేదు. కనుక అటువంటి వారిని చూసి ఎరుగను. ఇంకా చెప్పాలంటే, ఆ జెలసీ, ఆ డబుల్ స్టాండర్డ్స్ నాకు నచ్చవు.

రింగ్: మరి మీకు హైదరాబాద్ నచ్చిందా?

ఆర్తి: హైదరాబాద్ చాలా అందమైన ఊరు. నాకు ఇష్టం కూడా. కానీ నేను వుండే ఆ సినిమా మనుష్యుల్లో నాకు నచ్చని ఆ జెలసీ, డబుల్ స్టాండర్డ్స్ చాలా ఎక్కువ. నేను అక్కడి మనిషిని కాకపోవటం చేత నాకు వాళ్ళ పద్ధతులు నచ్చవు.

SKU: అంటే మీకు మీ సహనటులు అదే, కథానాయికలతో ఎవరితో అయినా ఇబ్బందులు ఎదురయ్యాయా?

ఆర్తి: ప్రత్యేకంగా ఒక మనిషితో అని నాకేమీ ఇబ్బందులు లేవు. అక్కడ మనుషులు ఏమిటంటే, మొఖం ముందు ఒకటి అంటారు, మొఖం చాటేయగానే ఒకటంటారు. అదీ.

రింగ్: మీ చెల్లెలు అదితి కెరీర్ సంగతి ఏమిటి? ఆమె కెరీర్ అంత ఆశాజనకం గా వున్నట్టు లేదు?

ఆర్తి: అదేం లేదు. ఆమె కి మొదట వచ్చిన పాత్ర గంగోత్రి లోది చాలా మంచి పాత్ర. తరువాత "కొడుకు" లో పాత్ర ఒకటి తనకి చాలా నచ్చింది. అందులో నటిస్తోంది. ఇప్పుడు సూపర్ గుడ్ ఫిల్మ్స్ వాళ్ళ "విద్యార్థి" లో నటిస్తోంది.

రింగ్: ఆర్తీ మీ పెర్సనల్ హాబీలు ఏమిటి? ఇంకా మీకు నచ్చిన కలర్, పాస్ టైమ్ ఏమిటి?

ఆర్తి: నాకు మా అన్నయ్య తో బేస్కెట్ బాల్ ఆడటం ఇష్టం. మా అమ్మ గారితో షాపింగ్ చేయటం ఇష్టం, అదితి తో గాసిప్స్ చెప్పుకోవటం ఇష్టం, హైదరాబాద్ లో వున్నప్పుడు మా పప్పీ తో ఆడుకోవటం ఇష్టం. నీలం రంగు అంటే ఇష్టం.

SKU: మీ ఫేవరెట్ షాపింగ్ ప్లేస్ ఏమిటి?

ఆర్తి: ఫేవరెట్ అనేమీ లేదు. ఎక్కడ నచ్చినవి కనపడితే అక్కడ కొనటమే. D&G లో షాప్ చేయటం ఇష్టం.

రింగ్: మీ లాంటి గ్లామర్ హీరోయిన్ అందులోనూ టాలీవుడ్ లో హీరోయిన్ గా వున్నాలి అంటే చక్కటి వార్డ్ రోబ్ మెయింటెయిన్ చేయాలి. కానీ ఈ మధ్య కాలం లో మీ డ్రెస్ డిజైనర్ చాలా క్రాప్పీ జాబ్ చేస్తున్నట్టు అనిపిస్తోంది. మీరు అది గుర్తించలేదా? మీకు ఎవరైనా పెర్సనల్ డ్రెస్ డిజైనర్ అంటూ వున్నారా?

SKU: అంటే, ఈ మధ్య విడుదల అయిన చిత్రాల్లో మీ డ్రెస్ లు అసలు బాగోలేదు. ఏమంటారు?

ఆర్తి: ఆయనకి ఇండస్ట్రీ లో మంచి పేరు వుంది. గత రెండు చిత్రాలకీ అతనే డిజైన్ చేసారు. ఒక సారి అనుభవమైతేనే కదా ఏదైనా తెలిసేది? నాకూ ఇప్పుడు అవి చూసాక తెలిసింది. అదివరకు నా డ్రెస్ లు నీతా లుల్లా డిజైన్ చేసేవారు. ఇప్పుడు "అడవి రాముడు" చిత్రం లో నా డ్రెస్ లు బాగుంటాయి.

రింగ్: ఈ "నేనున్నాను" చిత్రం ప్రమోషన్ ఎలా సాగుతోంది?

ఆర్తి: ప్రమోషన్ బానే సాగుతోంది. కానీ ఫ్రాంక్ గా చెప్పాలంటే, ఐ హేట్ ద మూవీ!

SKU: నిజానికి ఆ చిత్రం లో మీ పాత్ర గురించి కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నాము.

రింగ్: యా. మేము ఆ చిత్రం ఇంకా చూడలేదు కానీ, రివ్యూలలోనూ అదీ చదివాను. ఆ చిత్రం లో మీ శరీరాకృతి గురించి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు వున్నాయి. అదే, మీ పాత్ర ని నాగార్జున పాత్ర "గేస్ సిలిండర్" అని పిలవటం వగైరా. అసలు అలాంటి పాత్ర లో ఎందుకు నటించారు?

ఆర్తి: నేను ఒప్పుకోను. వసంతం చిత్రం చూడండి. ఈ చిత్రం చూడండి. ఎవ్వరైనా చెప్తారు. నేను ఈ చిత్రం లో చాలా బరువు తగ్గానన్న విషయం.

SKU: లేదు. మేము మిమ్మల్ని కామెంట్ చేయటం లేదు. మేము అడుగుతున్నది అలాంటి పాత్ర లో ఎందుకు

నటించారన్నది.

ఆర్తి: తెలుసా.. నాకు చెప్పింది ఒకటి, వాళ్ళు తీసింది ఒకటి ఆ సినిమా లో. అసలు నా సీన్ లు చాలా తీసారు. కానీ అవన్నీ కట్ చేసేసారు. డల్లాస్ లో కూడా సినిమా చూసినవాళ్ళంతా అదే అన్నారు. నాకు అసలు ఏం జరుగుతోందో అర్థం కాలేదు. నాకు చెప్పిన దాని ప్రకారం, అది చక్కటి చిత్రం అనుకున్నాను. నిజంగ ఆ చిత్రం కోసం ఎంతో ఎదురు చూసాను నేను. కానీ ఆఖరికి చూసాక నేను చాలా నిరాశ పడ్డాను.

రింగ్: మరి మీరు ఈ విషయమై ఎవరితోనూ అదే, హీరో నాగర్జున తో కానీ ఎవరితో అయినా మాట్లాడలేదా?

ఆర్తి: నాగార్జున మాత్రం? ఆయన ఇదివరకు చక్కటి హిట్లు ఇచ్చారు. అదే, శివమణి, మన్మధుడు, సంతోషం వగైరా. కదా? దీనిలో చూడండి.. ఆయన పాత్ర జస్ట్ ఎదో జనాల్ని చితకబాదటమే. ఇంక శ్రియ పాత్ర, మొదలు నుండి చివరి వరకు కేవలం ఏడవటమే! ఇంక నా పాత్ర చూస్తే, ఎదో మూడు పాటల్లో తప్ప నా పాత్ర ఏమీ లేదు. ఏమో నా మటుకు నాకు ఆ సినిమా మొత్తం స్టుపిడ్ సినిమా లాగ అనిపించింది. డల్లాస్ లో కూడా అంతా అదే అనటం. పాటలకి తప్ప మీ పాత్ర ఈ సినిమా లో ఏమీ లేదు అని!



రింగ్: మీకు తెలుగు బాగా వచ్చేసినట్టుందే?

ఆర్తి: నిజంగా?!

రింగ్: అంతే కాదు, మీ స్వరం కూడా చాలా స్వీట్ గా వుంది. మరి మీ రాబోయే చిత్రాల్లో మీ డబ్బింగ్ మీరే చెప్పుకునే ఆలోచన ఏమైనా వుందా?

ఆర్తి: "అడవిరాముడు" చిత్రం లో నా డబ్బింగ్ నన్నే చెప్పుకోమంటున్నారు. కానీ గమనించే వుంటారు. నాకు ఇంకా ఆ ఏక్సెంట్ పోలేదు. అది పోవాలంటే కొంత టైము పట్టచ్చు.

రింగ్: "అడవి రాముడు" షూటింగ్ అయిపోయిందా? ఇంకా సాగుతోందా?

ఆర్తి: నా షూటింగ్ అయిపోయింది. ఇప్పుడు డబ్బింగ్ పనులు జరుగుతున్నట్టున్నాయి.

రింగ్: అందులో మీ పాత్ర ఏమిటి?

ఆర్తి: ఆ చిత్రం ఒక లవ్ స్టోరీ కొంచెం ఏక్షన్ కూడా వుంది.

SKU: ప్రభాస్ తో మీ జంట చాలా బాగుంది.

ఆర్తి: ఆ సినిమా లో మొదటి భాగం లో కొంత చబ్బీ గా అనిపించినా, సెకండ్ హాఫ్ లో నేను సన్నపడి కనిపిస్తాను.

రింగ్: మీ వంటి అందమైన అమ్మాయి కి చాలా ఫేన్ మెయిల్ వస్తూ వుండాలి. మరి వాటిలో వేటికైనా మీరు జవాబు ఇస్తారా?

ఆర్తి: టైము దొరికినప్పుడల్లా నేను నాకొచ్చే ఈ-మెయిల్స్ కి జవాబులు పంపిస్తూ వుంటాను.

రింగ్: మరి మీ ఈ-మెయిల్ ఎడ్రస్ మాకేమన్నా ఇస్తారా?

ఆర్తి: మా నాన్నగారికి ఈ-మెయిల్ ఎడ్రస్ వుంది. దానికే వస్తాయి నా మెయిల్స్ అన్నీ.

SKU: (నవ్వుతూ) నేనొక విషయం చెప్పాలి. మా రింగ్ మీ వీరాభిమాని. అందుకే అనుకుంటా మీ ఈ-మెయిల్ ఎడ్రస్ అడుగుతున్నాడు.

ఆర్తి: ఓ అలాగా. దట్స్ నైస్!

రింగ్: అదే కారణం నేను ఈ ఇంటర్వ్యూ తీసుకోవటానికి. నేనే సూర్య ని అడిగాను ఈ ఇంటర్వ్యూ చేస్తాను అని. సరే, మరి వాటిల్లో మీకు వెంటనే జవాబు ఇవ్వాలనిపించిన ఈ-మైల్స్ ఏమన్నా వున్నాయా?

ఆర్తి: చాలా సార్లు. లైక్.. ఏదో పొగడ్తలు కాక, నా నటన గురించి ఏమన్నా విమర్శలు చేస్తే నాకు నచ్చుతుంది. అలాంటి మైల్స్ రావాలని కోరుకుంటను.

రింగ్: మీరు నెట్ సేవీ? జనరల్ గా ఏ సైట్స్ కి వెళ్తూ వుంటారు?

ఆర్తి: చాలా. నేను జనరల్ గా www.idlebrain.com, www.telugucinema.com వగైరా సైట్ల కి వెళ్తూ వుంటాను.

SKU: మరి మీకు తెలుగు చదవటం వచ్చా?

ఆర్తి: లేదు రాదు. మాట్లాడటం కూడా పూర్తిగా రాదు. అర్థం మాత్రం బాగానే అవుతుంది.

SKU: మీకు ఎలాంటి పాత్రలు పోషించలంటే ఇష్టం?

ఆర్తి: నాకు గ్లామరస్ కేరక్టర్ల కన్నా, నటన కి అవకాశం వున్న పాత్రలు పోషించటం ఇష్టం. గ్లామరస్ పాత్రలు ఏముందీ ఎవరన్నా చేయగలరు. నాకు DDLJ లో కాజోల్ చేసిన టైపు రోల్ చేయాలన్న ఆశ.

SKU: మరి మీరు ఎప్పుడైనా ఏదైనా పాత్ర ని చూసి, ఆ నటి కన్నా నేనయితే బాగా చేసి వుండేదాన్ని అని అనుకున్న పాత్రలు ఏమైనా వున్నాయా?

ఆర్తి: చాలా సార్లు! ఆమె చాలా గొప్ప నటి కాదనను. కానీ ఒకోసారి కొన్ని చోట్ల అనిపిస్తుంది.. "ఓ మై గాడ్.. ఇదే మిటీ ఇలా చేసారు.. నేను అయితే ఇలా చేయను" అని. కాజోల్ గురించి కాదు.. జనరల్ గా చెప్తున్నాను.

రింగ్: మరి మళ్ళీ "నువ్వు నాకు నచ్చావ్", "నువ్వు లేక నేను లేను" చిత్రాలలో కనపడిన ఆర్తి ని మళ్ళీ చూస్తామా?

ఆర్తి: త్వరలోనే చూస్తారు.

SKU: మీరు కేవలం ఈ "నేనున్నాను" చిత్రం ప్రమోషన్ కోసమే US వచ్చారా లేక ఏమన్నా వేరే ప్లాన్స్ కూడా వున్నాయా?

ఆర్తి: ఆ ఒక్క దానికోసం రాలేదు. ఇక్కడ మూడు పెళ్ళిళ్ళు వున్నాయి. వాటిని ఎటెండ్ అవటం కోసం, ఇంకా మా ఫేమిలీ తో కొన్నాళ్ళు గడపటం కోసమూ వచ్చాను.

SKU: కూల్! మరి మీ పెళ్ళెప్పుడు?

ఆర్తి: నా పెళ్ళా!? చాలా రోజులు ఎదురుచూడాలి దాని కోసం.

SKU: మరి డ్రీమ్ బాయ్ ఎవరన్నా...

ఆర్తి: నా డ్రీమ్ బాయ్.. సల్మాన్ ఖాన్!

రింగ్: అదేమిటీ.. షారూఖ్ ఖన్ తో ఏక్ట్ చేస్తానన్నారు.. సల్మాన్ ఖాన్ డ్రీమ్ బాయ్ అంటున్నారు?

ఆర్తి: షారూఖ్ నటన ఇష్టం. సల్మాన్.. నిజానికి.. సల్మాన్, సంజయ్ ఇద్దరూ నా డ్రీమ్ బాయ్స్.

SKU: సంజయ్.. ఆయన మరీ మీకన్నా చాలా పెద్దాయన కదా?

ఆర్తి: ఏమో .. నాకు నచ్చుతారు.

ఇంటర్వ్యూ చివర ఆర్తి 2004 సంవత్సరానికి లక్స్ వారి బ్రాండ్ అంబాసిడర్ గా సెలక్ట్ అయ్యారని తెలియచేసారు. అలాగే, సింగపూర్ లో జరిగే బాలీవుడ్ అవార్డుల కార్యక్రమం లో ఈ సంవత్సరం నుండీ టాలీవుడ్ కి సంబంధించిన అవార్డులు కూడ ఇవ్వటం మొదలు పెట్టారనీ, వాటిలో కథానాయికలలో తననీ, కథానాయకులలో నాగార్జున, వెంకటేష్ లకి అవార్డులు ప్రకటించారని తెలియచేసారు.

---

మీ సూచనలూ, సలహాలూ తెలియచేయండి.